తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ శుక్రవారం, 07 జూన్ 2024 పేజీల్-12

# ఎమ్మెల్సీ కౌంటింగ్‌లో ఆధిక్యంలో
# తీన్మార్ మల్లన్న

## రిటర్నింగ్ అధికారి తీరుపై బిఆర్ఎస్ అభ్యంతరం

నల్లగొండ,జూన్6: పట్టభద్ర ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆధిక్యంలో తీన్మార్ మల్లన ఆధిక్యంలో ఉన్నారు. ప్రతి రౌండ్‌లోనూ ఆధిక్యం ప్రదర్శించారు. అయితే రిటర్నింగ్ అధికారి ఇష్టం వచ్చినట్లుగా వ్యవహరిస్తున్నారని బిఆర్ఎస్ అభ్యర్థి రాకేశ్ రెడ్డి అభ్యంతరం చెప్పారు. నల్గొండ-ఖమ్మం-వరంగల్ ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపు సందర్భంగా కౌంటింగ్ కేంద్రం వద్ద గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. ఫలితాల ప్రకటనలో అధికారులు అవకతవకలకు పాల్పడుతున్నారని బీఆర్ఎస్ నేతలు ఆందోళన చేపట్టారు. రిటర్నింగ్ అధికారి ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా వ్యవహరిస్తున్నారంటూ ఆరోపించారు. తమ అభ్యంతరాలు స్వీకరించిన మిగతా 2లో..



# తెలంగాణలో బిజెపి సత్తాచాటింది

### కాంగ్రెస్, బీఆర్ఎస్ కుట్రలు ఫలించలేదు: లక్ష్మణ్

న్యూఢిల్లీ,జూన్6: ఉమ్మడి ఎపికన్నా తెలంగాణలో బిజెపి సత్తా చాటిందని ఆ పార్టీ రాజ్యసభ సభ్యుడు డాక్టర్ లక్ష్మణ్ అన్నారు. ఉమ్మడి ఏపీలోనూ బీజేపీకి ఏనాడు 8 ఎంపీ సీట్లు రాలేదన్నారు. ఎంరాష్ట్రంలో ఒంటరిగా పోటీ చేసి 35శాతం ఓట్లు సాధించామన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ కలిసి డ్రామాలు ఆడుతున్నాయన్నారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... రాష్ట్ర ప్రజలు బీజేపీ వైపు చూస్తున్నారని చెప్పారు. లోక్‌సభ ఎన్నికలో బీఆర్ఎస్ డిపాజిట్లు కోల్పోయిందన్నారు. మెదక్, కరీంనగర్ లోనూ బీఆర్ఎస్ పార్టీ మూడో స్థానానికి పడిపోయిందన్నారు. కాంగ్రెస్ ప్రజలను మోసం చేస్తుందని లక్ష్మణ్ విమర్శించారు. అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే కాంగ్రెస్ సర్కార్ పై ప్రజా వ్యతిరేకత వచ్చిందని చెప్పారు. భారాస ఎమ్మెల్యే కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేశారని మండిపడ్డారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ లో చేరుతారని మంత్రులు చెబుతున్నారని.. ఆ పార్టీ త్వరలోనే ఖాళీ అవుతుందని అన్నారు. రాష్ట్రాభివృద్ధి కోసం భాజపా ఎంపీలు కట్టుబడి ఉన్నారని తెలిపారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ ఎన్ని కుట్రలు పన్నినా ప్రజలు మోదీ ప్రభుత్వాన్ని గెలిపించారని లక్ష్మణ్ అన్నారు.



# నేటినుంచి ప్రజావాణి పునఃప్రారంభం

### యధావిధిగా అర్జీల స్వీకరణ

హైదరాబాద్,జూన్6: ప్రజావాణి యధావిధిగా శుక్రవారం పునఃప్రారంభం కానుంది. లోక్ సభ ఎన్నికల మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ వల్ల తాత్కాలిక వాయిదా పడింది. అయితే.. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ముగిసినందున తిరిగి ప్రారంభించనున్నారు. ఈ విషయాన్ని ప్రజావాణి ఇంచార్జీ, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ చిన్నారెడ్డి వెల్లడించారు. ప్రజావాణి అర్జీల స్వీకరణ కార్యక్రమం శుక్రవారం నుంచి పునః ప్రారంభం కానున్నట్లు ప్రజావాణి ఇంచార్జీ, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ చిన్నారెడ్డి తెలిపారు. దేశ వ్యాప్తంగా లోక్ సభ ఎన్నికల మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఉన్నందు వల్ల ప్రజావాణి అర్జీల కార్యక్రమం తాత్కాలికంగా వాయిదా పడిందని చిన్నారెడ్డి పేర్కొన్నారు. లోక్ సభ ఎన్నికల కోడ్ ముగిసిన నేపథ్యంలో ప్రజావాణి అర్జీల స్వీకరణ కార్యక్రమం మహాత్మా జ్యోతిబా పూలే ప్రజా భవన్ లో ప్రతి వారం మంగళ, శుక్ర వారాల్లో కొనసాగుతుందని చిన్నారెడ్డి వివరించారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, ప్రజలు తమ సమస్యలను అర్జీల ద్వారా ప్రజావాణిలో అందజేయాలని చిన్నారెడ్డి కోరారు. ప్రజావాణి స్టేట్ నోడల్ ఆఫీసర్ గా రాష్ట్ర మున్సిపల్ డైరెక్టర్ దివ్య వ్యవహరిస్తున్నారు.



# సీఎం రేవంత్‌తో వివేక్ కుటుంబం భేటీ

### గడ్డం వంశీకృష్ణను అబినందించిన సిఎం

హైదరాబాద్,జూన్6: హైదరాబాద్ లో సీఎం రేవంత్ రెడ్డిని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి తదితరులు మర్యాదపూర్వంగా కలిశారు. పెద్దపల్లి నుంచి కాంగ్రెస్ ఎంపీగా భారీ మెజార్టీతో గెలిచిన గడ్డం వంశీకృష్ణను సీఎం రేవంత్ రెడ్డి అభినందించారు. వంశీకృష్ణతోపాటు మిగతా 2లో..





# కేసీఆర్‌ను కలసిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు

సిద్దిపేట,మే6: ఎర్రవెల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో బీఆర్ఎస్ పార్టీ అధినేత, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను పలువురు ఎమ్మెల్యేలు మర్యాదపూర్వకంగా కలిశారు. కేసీఆర్‌ను కలిసిన వారిలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి, మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఉన్నారు. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించినట్లు సమాచారం.

# ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర చిహ్నం రూపొందించిన సింహం ను కేటాయించాలని తహసిల్దార్ దివ్య కు వినతి పత్రం అందజేసిన ధర్మ సమాజ్ పార్టీ మండల కోఆర్డినేటర్ నందు

రాయపోల్ రాయపోల్ జూన్ 6 (ప్రజా జ్యోతి):
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర చిహ్నం మార్పు చేయాలని నిర్ణయం తీసుకోవడాన్ని ధర్మ సమాజ్ పార్టీ స్వాగతిస్తుందని, అలాగే ధర్మ సమాజ్ పార్టీ సూచించిన చిహ్నాంను రాష్ట్ర చిహ్నంగా ఆమోదించాలని ప్రభుత్వానికి సూచించడం జరిగిందని ధర్మసమాజ్ పార్టీ రాయపోల్ మండల కోఆర్డినేటర్ గూని నందు అన్నారు. గురువారం ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ విశారదన్ మహారాజ్ ఆదేశాల మేరకు రాయపోల్ తహసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం జూన్ 2 తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జయ జయహే తెలంగాణ రాష్ట్ర గీతాన్ని అధికారికంగా ప్రకటించడం అలాగే రాష్ట్ర చిహ్నంలో మార్పులు తేవాలని నిర్ణయించడాన్ని ధర్మ సమాజ పార్టీ స్వాగతిస్తుందన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వానికి ధర్మసమాజ్ పార్టీ పక్షాన నూతన చిహ్నాన్ని తయారుచేసి అది ఆమోదించవలసిందిగా కోరడం జరుగుతుందన్నారు. ధర్మ సమాజ్ పార్టీ రూపొందించిన చిహ్నంలో ప్రపంచ ప్రసిద్ధిగాంచిన ఉస్మానియా యూనివర్సిటీ, ఉస్మానియా యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ పొందిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రం, అలాగే తెలంగాణ ప్రజలు ఎంతో గర్వించదగిన మహనీయులు అగ్రవర్ణ, భూస్వామ్య వ్యవస్థ పై పోరాటం చేసిన వీరులు అణగారిన, బడుగు బలహీన వర్గాల, బహుజన రాజ్యం, హక్కుల కోసం యుద్ధం చేసిన పండగ సాయన్న, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్, సమ్మక్క, సారక్క చిత్రాలను రూపొందించడం జరిగిందన్నారు. ఇది సమ సమాజ నిర్మాణం ఎస్సీ ఎస్టీ, బీసీ, మైనార్టీల ఐక్యత కోసం రూపొందించిన రాష్ట్ర చిహ్నమని ఈ చిత్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా గుర్తించాలని



డిమాండ్ చేస్తూ తహసిల్దారులకు వినతిపత్రం అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మసమాజ్ పార్టీ నాయకులు అర్జున్, హేమాజీ, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ కౌంటింగ్‌లో ఆధిక్యంలో తీన్మార్ మల్లన్న

మొదటిపేజీ తరువాయి..

తర్వాతనే కౌంటింగ్ మొదలుపె ట్టాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలో రెండో ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు పక్రియను అధికారులు తాత్కాలికంగా నిలిపివేశారు. ప్రస్తుతానికి మొదటి ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు పూర్తి కాలేదు. నాలుగో రౌండ్ ఫలితం ఇంకా పెండింగ్‌లోనే ఉంది. కాగా, బీఆర్ఎస్ నేతలతో అధికారులు చర్చలు జరుపుతున్నారు. ఈ క్రమంలో ఆధిక్యంలో తీన్మార్ మల్లన్న ఉన్నారు. అయితే నల్గొండ కౌంటింగ్ కేంద్రంలో ఆర్వో తీరును నిరసిస్తూ రాకేశ్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. తన గెలుపును అడ్డుకునేందుకు ఓట్ల లెక్కింపులో అనేక అవకతవకలకు పాల్పడుతున్నారు. కౌంటింగ్ కేంద్రాల నుంచి తమ ఏజెంట్స్‌ను బయటకు పంపించేస్తున్నారు. ఏకపక్షంగా ఫలితాలు ప్రకటిస్తున్నారు. రౌండ్లు పూర్తయిన తర్వాత కనీసం తమ ఏజెంట్స్ వద్ద సంతకాలు కూడా తీసుకోవడం లేదు. ఆర్వోను కలిసేందుకు వెళ్తే పోలీసులు అడ్డుకుంటున్నారు. 3 గంటల పాటు ఆర్వో ఆఫీస్ వద్ద పడిగాపులు పడాల్సి వస్తుంది. 17 వేల పైచిలుకు మెజార్టీని 18 వేల పైచిలుకుగా ఏకపక్షంగా ప్రకటించారు. మూడో రౌండ్‌లో తమ అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోవాలి. ప్రజల తీర్పును శిరసావహిస్తాం. కానీ పారదర్శంగా కౌంటింగ్ జరపాలన్నది తమ డిమాండ్. ఒకే హాల్‌లో వెయ్యి ఓట్ల తేడా వచ్చింది. రాష్ట్ర, కేంద్ర ఎన్నికల సంఘం జోక్యం చేసుకువాలి. కౌంటింగ్ సజావుగా నిర్వహించాలని తమ డిమాండ్ అని ఏనుగల రాకేశ్ రెడ్డి పేర్కొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా అక్రమాలు

## కొమ్మూరి ప్రతాపరెడ్డి సహకారంతోనే తతంగం

## భూములు ఆక్రమిస్తున్న ఆలయ ఈవో మౌనం

## దేవస్థానానికి భూమి దక్కేవరకు సిపిఎం పోరాటం

## సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి

**కొమురవెల్లి జూన్ 06, (ప్రజాజ్యోతి)**
కొమురవెల్లి మల్లన్న ఆలయ భూములను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మహాదేవుని శ్రీనివాస్ ఆక్రమిస్తున్నాడని సిపిఎం పార్టీ సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి ఆరోపించారు. గురువారం పార్టీ కార్యకర్తలతో కలిసి మల్లన్న ఆలయ భూములను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆముదాల మల్లారెడ్డి, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా కార్యదర్శి అందే బీరయ్యతో కలిసి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్ష పదవిని అడ్డుపెట్టుకొని మల్లన్న ఆలయ భూములను ఆక్రమిస్తున్న మహదేవుని శ్రీనివాస్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 7 సంవత్సరాల క్రితమే మల్లన్న భూములను సర్వే చేసి ప్రహరీ గోడలు నిర్మించారని తెలిపారు. ఆలయ ఆధీనంలో ఉన్న వందల కోట్ల విలువైన భూములను ఇటీవల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్ష పదవి పొందిన మహాదేవుని శ్రీనివాస్ చిరు వ్యాపారులకు కిరాయిలకు ఇచ్చి ఆర్థికంగా లబ్ధి పొందుతున్నాడని తెలిపారు. ఈ తతంగమంతా జనగామ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొమ్మూరి ప్రతాపరెడ్డి కి తెలిసే జరుగుతుందన్నారు. భూ అక్రమాలకు పాల్పడుతున్న విషయాన్ని సొంత పార్టీ కార్యకర్తలే ప్రతాపరెడ్డి దృష్టికి తీసుకుపోయిన పట్టించుకోలేదని స్పష్టం చేశారు. ఇంత జరుగుతున్న ఆలయ ఈవో బాలాజీ నోరు మెదపడం లేదని ఆలయ భూముల్లో ఆయన వాటా ఎంత అని ప్రశ్నించారు. మొన్నటి వరకు ఆలయ చైర్మన్ గా ఉన్న లక్ష్మారెడ్డి భూములు ఆక్రమణకు గురవుతున్న ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు. ఈ భూములపై ఈవోకు ఎన్నిసార్లు వినతి పత్రాలు ఇచ్చిన చర్యలు లేవని చెప్పారు. ఈ భూములు కోర్టు పరిధిలో ఉన్నాయని దేవాదాయశాఖ తరపున ఈవో కోర్టుకు హాజరు కాకుండా ప్రత్యక్షంగా పరోక్షంగా శ్రీనివాస్ కు సహకరిస్తున్నాడని ఆరోపించారు. ఆలయ భూములను కాపాడాల్సిన ప్రతాపరెడ్డి భూ ఆక్రమణలకు పాల్పడుతున్న వ్యక్తికి సహకరించడం సిగ్గుచేటు అన్నారు. ఈ భూముల్లో వాటాలు మాట్లాడుకుని ఈ వ్యవహారానికి తెర లేపారని మండిపడ్డారు. వెంటనే భూఆక్రమణలకు పాల్పడుతున్న శ్రీనివాస్ పై చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో సిపిఎం పార్టీ నిరంతర పోరాటం నిర్వహిస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా కార్యదర్శి అందే బీరయ్య, సిపిఎం మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి కుడికాల బాలమోహన్, జిల్లా కమిటీ సభ్యులు తాడూరి రవీందర్, అత్తిని శారద, బద్దిపడగ కృష్ణారెడ్డి, మండల నాయకులు తాడూరి మల్లేశం, బక్కెల్లి బాలకిషన్, ఆరుట్ల రవి, నీలా బిక్షపతి, కర్రోల్ల ఎల్లయ్య, ఆరుట్ల దయానంద్, రాళ్ల బండి నాగరాజు, కానుగంటి రాజు తదితరులు పాల్గొన్నారు.





# సిఎం రేవంత్‌లో వివేక్ కుటుంబం భేటీ

మొదటిపేజీ తరువాయి..



మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి, విశాఖ ఇండస్ట్రీస్ ఎండీ గడ్డం సరోజ వివేక్ ఉన్నారు. ఇటీవల లోక్‌సభ ఎన్నికల ఫలితాల్లో తెలంగాణలో 17 లోక్ సభ స్థానాలకు గాను కాంగ్రెస్ పార్టీ 8 సీట్లు సాధించి తమ పాలనకు రెఫరెండంగా చాటుకుంది. పెద్దపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ ఎంపీగా గడ్డం వంశీకృష్ణ దాదాపు లక్షా 30 వేల ఓట్ల మెజార్టీతో ఘన విజయం సాధించారు. పెద్దపల్లి పార్లమెంట్ నియోజవర్గంలో 15 లక్షల 96 వేల 430 ఓట్లకుగాను 10లక్షల 83వేల 453 ఓట్లు పోలయ్యాయి. ఇందులో కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణకు 4లక్షల 80వేల 994 ఓట్లు రాగా, బీజేపీ అభ్యర్థి గొమాసే శ్రీనివాస్‌కు 3లక్షల 49వేల 339 ఓట్లు వచ్చాయి. బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌కు 1లక్షల 94వేల 821 ఓట్లు వచ్చాయి. కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ 1లక్షల 31వేల 771 ఓట్ల మెజారిటీతో ఘన విజయం సాధించారు.

# జీవో నెంబర్ 60 ప్రకారం కనీస వేతనాలు ఇవ్వాలి

**చేర్యాల ప్రజాజ్యోతి :**
చేర్యాల మున్సిపాలిటీలో పనిచేస్తున్న కార్మికులకు జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు కేటగిరి వారిగా వర్కర్ కి 15,600, డ్రైవర్స్ కి 19000, బిల్ కలెక్టర్ కంప్యూటర్ ఆపరేటర్లకి 21 750 రూపాయలు చెల్లించాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి, మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చొప్పరి రవికుమార్ డిమాండ్ చేశారు. గురువారం రోజున



మున్సిపల్ కార్మికులకు వేతనాల విషయమై మున్సిపల్ మేనేజర్ ప్రభాకర్ కి డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు . ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ రాష్ట్రమంతటా మున్సిపాలిటీలో పనిచేస్తున్న కార్మికులకి జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు కేటగిరి వారిగా వర్కర్ కి 15600, డ్రైవర్స్ కి 19000, బిల్ కలెక్టర్ కంప్యూటర్ ఆపరేటర్ లకు 21750 రూపాయలు చెల్లిస్తున్నప్పటికీ గత రెండు సంవత్సరాల కాలం నుండి చేర్యాల మున్సిపాలిటీలో పనిచేస్తున్న మున్సిపల్ సిబ్బందికి వేతనాలు కోత వేధిస్తూ కేవలం 12 000/- రూపాయలు మాత్రమే ఇవ్వడం దుర్మార్గమైన చర్య అని 12 గంటలు పని చేస్తున్నప్పటికీ కనీస వేతనాలు ఇవ్వకపోగా ప్రభుత్వం నిర్ణయించినటువంటి వేతనాలు కూడా అమలు చేయకపోవడం సిగ్గుచేటని వెంటనే చేర్యాల మున్సిపాలిటీ లో పనిచేస్తున్న కార్మికులకి జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు లేనిపక్షంలో పోరాటం నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఇప్పకాయల శోభ, వ్యవసాయ కార్మిక సంఘం పట్టణ కార్యదర్శి బోయిని మల్లేశం, పాక శీను, మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

# అన్న ప్రసాద వితరణ

**చేర్యాల ప్రజాజ్యోతి :**
చేర్యాల పట్టణంలో ప్రతి అమావాస్య రోజున శ్రీ కాశీ అన్నపూర్ణ అమావాస్య అన్నదాన సంఘం ఆద్వర్యంలో గురువారం రోజున అభయాంజనేయ స్వామి దేవాలయ ఆవరణలో అన్నప్రసాద వితరణ కార్యక్రమన్ని జరిపారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు చిగుళ్లపల్లి పరమేశ్వర్, దిడిగం నర్సింలు, వంగపల్లి శ్రీనివాస్, ఉమాపతి, యాంసాని రవీందర్ ,కందుకూరి సిద్ధి లింగం, ఓరుగంటి నర్సింలు యాంసాని కిష్టయ్య పాల్గొన్నారు.




# సమస్యల పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలి

## – కార్పొరేటర్ శ్రవణ్ కుమార్



మల్కాజిగిరి, జూన్ 6, (ప్రజాజ్యోతి): వర్షాకాలా న్ని దృష్టిలో పెట్టుకుని అధికారులు, ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాలని మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్ కుమార్ కోరారు. గురువారం ఆయన, మల్కాజిగిరి ఏఇ (ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ) లక్ష్మణ్ ను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... వర్షాకా లంలో వరద, మురికి నీరు ఇళ్ల లోకి చేరకుండా మాన్ సూన్ సిబ్బంది తగిన చర్యలు తీసుకోవా లని కోరారు. మన్ సూన్ ఎమర్జెన్సీ బృందాల సంఖ్య పెంచాలని కోరా రు. వాటర్ వర్క్స్, శానిటేషన్ విభాగాల అధికారులు, సిబ్బంది సమన్వయంగా వ్యవహ రిస్తూ, ఎప్పుటి కప్పుడు అప్రమత్తంగా ఉండాల న్నారు. ప్రజలకు ఏ సమ స్య వచ్చినా, వెంటనే పరిష్కరించే విధంగా తగిన చర్యలు తీసుకోవా లని కోరారు.దీనికి స్పం దించిన ఏఇ మాట్లాడు తూ.. ఈ విషయాన్ని, ఎస్ ఈ అనిల్ రాజ్ దృష్టికి తీసుకుని వెళ్ళి తగిన చర్యలు తీసుకుం టానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శరత్ యాదవ్, పవన్, రాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రేణుక ఎల్లమ్మను దర్శించుకకొనున్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి



తాండూర్ జూన్ 6 ప్రజా జ్యోతి :- తాండూరు మండలం కోత్లాపూర్ గ్రామ శివారులో వెలసిన శ్రీ రేణుక ఎల్లమ్మ జాతర ఉత్సవాలలో తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పాల్గొని అమ్మవారిని దర్శించుకోనున్నట్లు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ద్వారా ఒక ప్రకటనలో వెల్లడించారు. నెలరోజుల పాటు కొనసాగుతున్న శ్రీ రేణుక ఎల్లమ్మ జాతర ఉత్సవాల లో భాగంగా శుక్రవారం రోజు రథోత్సవం, షిడే ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతాయని ఆలయ వర్గాలు చెప్పాయి. ఈ జాతర ఉత్సవాలకు తాండూర్ శాసనసభ్యులు బుయ్యని మనోహర్ రెడ్డి హాజరై అమ్మవారిని దర్శించుకోనున్నట్లు చెప్పారు. జాతర ఉత్సవాలను పురస్కరించుకొని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి దేవాదాయశాఖ అధికారులను ఆదేశించారు.

# ఘనంగా బీఆర్ఎస్ నేత వాసగోని శ్రీనివాస్ గౌడ్ జన్మదిన వేడుక




మల్కాజిగిరి, జూన్ 6, (ప్రజాజ్యోతి): బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత వాసగోని శ్రీనివాస్ గౌడ్ జన్మదిన వేడుక బుధవా రం రాత్రి తన కార్యాల యంలో ఘనంగా జరుపు కున్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల నాయకు లు, కార్యకర్తలు, ఆయన అనుచరులు, బంధు మిత్రులు, కాలనీ వాసులు శ్రీనివాస్ గౌడ్ ను కలిసి పూలమాల, శాలువాల తో ఘనంగా సన్మానించి హార్ధిక జన్మ దిన శుభాకాం క్షలు తెలిపారు. వారందరి ఆనందోత్సాహాల నడుమ ఆయన కేక్ కట్ చేయగా 'హ్యాపీ బర్త్ డే శీనన్న' అంటూ ఆయనకు కేక్ తినిపించి నాయకులు శు భాకాంక్షలు చెప్పారు. వారందరికీ ఆయన కేక్ పంచి పెట్టారు. సీనియర్ నాయకుడిగా, కాలనీ పెద్దగా శీనన్న ఎన్నో సంవత్సరాలుగా ప్రజలకు తన వంతు సేవలందిస్తు న్నారని కొనియాడారు. ఆయన భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు పొందాలని బీఆర్ఎస్ సీనియర్ నేత, తెలంగాణ ఉద్యమకారుడు మోనార్ భాగ్యానంద్ రావు, వంశీ ముదిరాజ్, కేశెట్టి రాము లు తదితరులు ఆకాం క్షించారు. జన్మదిన శు భా కాంక్షలు తెలిపిన వారిలో కాంగ్రెస్ నేత జీడి. బాల రాజు గౌడ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మహ్మద్ అలీ, నాగరాజు గౌడ్,విఠల్, ఎన్.సురేష్ యాదవ్, జీవన్, టి.శ్రీని వాస్ గౌడ్, స్వప్న తదిత రులు ఉన్నారు.

# నేడు మండల సాధారణ సర్వ సభ్య సమావేశం

ధారూర్ జూన్ 06(ప్రజా జ్యోతి) మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఉదయం 11:30 గంటలకు ఎంపీపీ జైదుపల్లి విజయలక్ష్మి హనుమంత్ రెడ్డి అధ్యక్షతన సాధారణ సర్వ సభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు మండల అభివృద్ధి అధికారి బి,నర్సింలు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు గ్రామ పంచాయితీ ప్రత్యేక అధికారులు పంచాయతీ కార్యదర్శులు సకాలంలో హాజరుకావాలని ఆయన కోరారు.



# అక్రమంగా రేషన్ బియ్యాన్ని తరలిస్తున్న డిసియం స్వాధీనం

పరిగి, జూన్ 06 : (ప్రజా జ్యోతి) రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న డిసియంను పరిగి పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పరిగి ఎస్ఐ సంతోష్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం గురువారం మధ్యాహ్నం నమ్మదగిన సమాచారం మేరకు రాఘవపూర్ గేటు దగ్గర విధులు నిర్వహిస్తున్న పోలీసులు రాఘవపూర్ గేటు చెక్ పోస్టు దగ్గర షాద్ నగర్ నుండి కర్నాటక రాష్ట్రానికి డిసియం బిఆర్ నెం. కెఎ 33ఎ 8756 లో అక్రమంగా తరలిస్తున్న 115 క్వింటాళ్ళ రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం పంచనామ నిర్వహించి డ్రైవర్ కాశీనాథ్ తోపాటు బోరబండ తండా, యాదగిరి జిల్లాకు చెందిన వాహనం ఓనర్ శంకర్ పై కేసు నమోదు చేసినట్లు పరిగి ఎస్ఐ సంతోష్ కుమార్ తెలిపారు.




# బడిబాట కార్యక్రమం ప్రారంభం

పరిగి, జూన్ 06 : (ప్రజా జ్యోతి) పరిగి మండల విద్యాధికారి హరిచంద్ర, నోడల్ అధికారి పాల్ ఆధ్వర్యంలో గురువారం బడిబాట కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి హరిచంద్ర, నోడల్ అధికారి పాల్ ఉపాధ్యాయులు చే ప్రభుత్వ పాఠశాలలో నిష్ణాతులైన, అంకిత భావం గల ఉపాధ్యాయులు, విద్యార్థుల వికాసానికి, పాఠశాలలో విద్యార్థులకు ఆడుకోవడానికి ఆట స్థలము, వసతి అలాగే చదువుకోవడానికి గ్రంథాలయము, ఉన్నత తరగతిలకు సంబంధించి ఐఎఫ్పి ప్యానెల్స్ , కంప్యూటర్ ఆధారిత విద్య, ఉచిత పాఠ్య పుస్తకాలు,యూనిఫామ్స్ విద్యార్థులకు ఉచిత ఆరోగ్య పరీక్షలు అదేవిధంగా అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా విద్యార్థులకు టాయిలెట్స్ త్రాగునీరు, మంచి ఫర్నిచర్, విద్యుత్ సౌకర్యం, ప్రతి తరగతి గదిలో ఫ్యానులు, విద్యార్థులకు నాణ్యమైనటువంటి మధ్యాహ్న భోజనం వారానికి మూడు రోజులు కోడిగుడ్లు అందిస్తున్న ప్రభుత్వ పాఠశాలలోనే మా విద్యార్థులను అలాగే మా చుట్టుపక్కల విద్యార్థులను కూడా చేర్పించడానికి తల్లిదండ్రులైన మేము ప్రతిజ్ఞ చేస్తూన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల హరిజనవాడ పాఠశాల, జిల్లా పరిషత్ చాలా నంబర్ వన్ పరిగి బాలురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





# షూలిని యూనివర్సిటీకి వరల్డ్ ర్యాంకింగ్స్‌లో స్థానం




హైదరాబాద్, జూన్ 06 (ప్రజా జ్యోతి) : 14 సం.ల టైమ్స్ హైయ్యర్ ఎడ్యుకేషన్(టీహెచ్ఈ) ర్యాంకింగ్స్ ద్వారా షూలిని యూనివర్శిటీ నంబర్ వన్ స్థానం సాధించిన కొద్ది సమయంలోనే దేశంలోనే నంబర్ వన్ ప్రైవేట్ యూనివర్శిటీగా ప్రతిష్టాత్మకమైన ర్యాంకింగ్ ఏజెన్సీ ఐన క్వాక్ క్యురెల్లీ సైమండ్స్(క్యూఎస్) ద్వారా వరల్డ్ యూనివర్శిటీస్ ర్యాంకింగ్స్-2025లో ర్యాంక్ సాధించిందని షూలిని యూనివర్సిటీ ఫౌండర్, ఛాన్స్ లర్ ప్రొఫెసర్ పీకే అతుల్ ఖోస్లా గురువారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ కెమిస్ట్రీ, ఫిజిక్స్, అస్ట్రానమీలో సైమగో ర్యాంకింగ్స్ లో అగ్ర స్థానంలో ఉండటంతో పాటు దేశంలోనే ఉత్తమమైన యంగ్ ప్రైవేట్ యూనిర్శిటీగా ర్యాంక్ సాధించిన ఈ రెండు గుర్తింపులు కీర్తి కిరీటంగా వచ్చిందన్నారు. గత ఏడాది 771-780 బ్యాండ్ నుండి అంతర్జాతీయంగా 587 ర్యాంక్ లో చేర్చబడిందన్నారు. గత ఏడాది 20వ స్థానంతో పోలిస్తే దేశంలో మొత్తంగా 14వ స్థానంలో నిలిచిందన్నారు.

# దుద్యాలలోని శనీశ్వర స్వామికి ప్రత్యేక పూజలు



**వట్పల్లి,జూన్7(ప్రజాజ్యోతి)** గురువారం శని దేవుడు జన్మించిన రోజు శని జయంతి నీ పురస్కరించుకొని శ్రీ గిరి శేషాద్రినాథ హర హర మహా క్షేత్రం లో ఉన్న శ్రీ సూర్య పుత్ర శనీశ్వర స్వామీ వారికి విశేష తిల తైలాభిషేకం ,శ్వేతార్క పత్ర పుష్పార్చన, పూజ అర్చనలు నిర్వహించడం జరిగింది.. శనీశ్వరుని ఆయా గ్రామాల భక్తులు శనీశ్వరుని దర్శించుకున్నారు వారికి ఆలయ అర్చకులు విజయ స్వామి తీర్థప్రసాదాలు శనీశ్వరుని ఆశీర్వచనాలు అందజేశారు.. ఈ కార్యక్రమం శ్రీ శ్రీ శ్రీ సర్వేశ్వరంబిక శివయోగి స్వామీజీ గారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.

# అచ్చంపేట ఏరియా హాస్పిటల్‌లో ఉచిత సర్జికల్ క్యాంపు

– రెండవ రోజు విజయవంతం

– పేద ప్రజల కోసమే క్యాంపు నిర్వహణ ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ





**అచ్చంపేట జూన్ 6 ప్రజాజ్యోతి** స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ గారి ఆధ్వర్యంలో అచ్చంపేట పట్టణంలోని ఐదు ఆరు తేదీలలో నిర్వహించిన మెగా సర్జికల్ క్యాంపు విజయవంతమైంది రెండో రోజైన గురువారం డాక్టర్ వంశీకృష్ణ ఆధ్వర్యంలో పేషెంట్లకు సర్జికల్ ఆపరేషన్ నిర్వహించారు. రెండవ రోజు పేర్లు నమోదు చేసుకున్న పేషెంట్లకు ఉచిత ఆపరేషన్లు చేయడం జరిగి%శీ%ది గురువారం రోజు మధ్యాహ్నం వరకు 25 సర్జరీలు చేసిన వైద్యులు. ఇందులో భాగంగా హెర్నియా, గర్భసంచి కణితులు, శరీరం పైన ఉన్నటువంటి గడ్డలను సంబంధించిన సర్జరీలు విజయవంతంగా చేయడం జరిగింది. పేర్లు నమోదు చేసుకున్న ప్రతి ఒకరి కూడా ఇక్కడే ఆపరేషన్ చేయడం జరుగుతుంది కాబట్టి ప్రజలందరూ కూడా అదే అధైర్య పడవద్దు అందరూ కూడా ఈ యొక్క సర్జికల్ సహకరించి విజయవంతం చేయాలి అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ గారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మెగా క్యాంపు కు వస్తున్నటువంటి రోగులకు ఎవరికి కూడా ఇబ్బంది కాకుండా అందరికీ అత్యంత జాగ్రత్త ఉచిత ఆపరేషన్లు చేస్తున్నామ మనీ వైద్యులు తెలిపారు. ప్రభుత్వ హాస్పిటల్ వైద్య బృందం మరియు పారామెడికల్ స్టాప్ అందరు కూడా సమన్వయం చేసుకుంటూ ఈ యొక్క మెగా సర్జికల్ క్యాంపును విజయవంతం నిర్వహించారు. ఉచిత సర్జికల్ క్యాంపు. స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ గారి ఆధ్వర్యంలో రెండవ రోజు విజయవంతంగా కొనసాగడం జరిగింది సర్జికల్ క్యాంపులో రెండవ రోజు పేర్లు నమోదు చేసుకున్న పేషెంట్లకు ఉచిత ఆపరేషన్లు చేయడం జరిగి%శీ%ది ఇప్పటివరకు వరకు 25 సర్జరీలు వైద్యులు చేయడం జరిగింది నిర్వహించారు. హెర్నియా, గర్భసంచి కణితులు, శరీరం పైన ఉన్నటువంటి గడ్డలను సంబంధించిన సర్జరీలు విజయవంతంగా చేయడం జరిగింది పేర్లు నమోదు చేసుకున్న ప్రతి ఒకరి కూడా ఇక్కడే ఆపరేషన్ చేయడం జరుగుతుంది కాబట్టి ప్రజలందరూ కూడా అధైర్య పడవద్దు అందరూ కూడా ఈ యొక్క సర్జికల్ సహకరించి విజయవంతం చేయాలి అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ గారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మెగా క్యాంపు కు వస్తున్నటువంటి రోగులకు ఎవరికి కూడా ఇబ్బంది కాకుండా అందరికీ అత్యంత జాగ్రత్త ఉచిత ఆపరేషన్లు చేస్తున్నాము చేశారు. ప్రభుత్వ హాస్పిటల్ వైద్య బృందం మరియు పారామెడికల్ స్టాప్ అందరు కూడా సమన్వయం చేసుకుంటూ ఈ యొక్క మెగా సర్జికల్ క్యాంపును విజయవంతం గా నిర్వహించారు.

## వడ్డేపల్లి రాజేశ్వర్ రావుని మర్యాదపూర్వకంగా కలిసిన సాయిబాబా నగర్ కాలనీ ఫ్రెండ్స్ అసోసియేషన్ సభ్యులు



**కూకట్ పల్లి, జూన్ 06 (ప్రజా జ్యోతి) :** వివేకానందనగర్ లోని వడ్డేపల్లి రాజేశ్వర్ రావు నివాసంలో కూకట్ పల్లి డివిజన్ సాయిబాబా నగర్ కాలనీ ఫ్రెండ్స్ అసోసియేషన్ సభ్యులు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు ని గురువారం మర్యాదపూర్వకంగా కలిసారు. మల్కాజిగిరి పార్లమెంట్ లో ఈటల రాజేందర్ విజయం సాధించిన నేపథ్యంలో వడ్డేపల్లి రాజేశ్వర్ రావు కి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శాలువాతో సత్కరించి, మిఠాయిలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో సాయిబాబా నగర్ కాలనీ ఫ్రెండ్స్ అసోసియేషన్ సభ్యులు శంకర్, కాశిరెడ్డి, ప్రదీప్, రమణారెడ్డి, చంద్ర శేఖర్, ప్రవీణ్, హరి, ఫణి, జనార్ధన్, చంద్రప్రకాశ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కక్ష సాధింపు చర్యలో భాగంగా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం కూల్చివేత

– అధికారుల కక్ష మీద ఆగ్రహం వ్యక్తం చేసిన బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డ



**బాలానగర్, జూన్ 06 (ప్రజా జ్యోతి) :** ఇందిరా నగర్ లో నివాసం ఉండే ప్రతి ఒక్కరి బాగు కోసం పాటు పడే బిఆర్ఎస్ పార్టీ నాయకులు మీద కక్ష సాధింపు చర్యల లో భాగంగా అధికారులు పార్టీ కార్యాలయం కూల్చివేశారు. బాలానగర్ డివిజన్ పరిధిలోని ఇందిరా నగర్ ప్రాంతానికి చెందిన బస్తీవాసులు గత కొన్ని సంవత్సరాలుగా పొట్టకూటికోసం రోడ్డు పక్కన షెడ్లు తీసుకొని చిరు వ్యాపారాలు చేసుకుంటూ ఉన్నారు. హఠాత్తుగా రంగంలోకి దిగిన మున్సిపల్ అధికారులు పోలీస్ సిబ్బందిని తీసుకొని వచ్చి నిరుపేదల చిరు వ్యాపారాలపై నిర్దాక్షిణ్యంగా విరుచుక పడ్డారు. పేదలు ఎంత ప్రాధేయ పడుతున్న వినకుండా ప్రతి షెడ్డును నేలమట్టం చేసి పేదల కడుపు మీద కొట్టారు. సంఘటన స్థలం కు చేరుకున్న కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి మాట్లాడుతూ పది సంవత్సరాల కాలంలో పేదలను కంటికి రెప్పలా కాపాడుకున్నామని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే పేదల పొట్ట మీద కొట్టడం దారుణం అని ఇలాంటి చర్యలు సరికాదని అన్నారు. పేదల మీద ఇలా విరుచుకుపడితే పేదవాళ్లతో కలిసి పోరాడుతామని తాము కన్నెర్ర చేస్తే అధికారులు రోడ్డుమీదికి వచ్చి డ్యూటీలు కూడా చేయలేరని, ప్రభుత్వం ఎవరిదైనా పేదల పక్షాన ఉండాలని పేదవాడి నోటి దగ్గర కూడు లాగా వద్దని తెలిపారు.

## ఈటెల రాజేందర్ కు శుభాకాంక్షలు తెలిపిన జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్



**కూకట్‌పల్లి, జూన్ 06 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ నాయకుడు ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ జనసైనికులు, మహిళలు మల్కాజ్గిరి ఎంపీ గా అఖండ మెజార్టీతో గెలిచిన ఈటెల రాజేంద్ర ని తన నివాసంలో కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గం కొల్లా శంకర్, వేముల మహేష్, కాకాని లక్ష్మణ్ రావు, డివిజన్ ప్రెసిడెంట్ కలిగినిడి ప్రసాద్, అడబాల షణ్ముఖ, ఎర్ర రఘు, మండలి అనిల్, ఆవుల రంగబాబు, పులగం సుబ్బు, విజయ్, యోగేష్ ,సురేష్ మరియు వీర మహిళలు అడబాల లక్ష్మి, సత్య ఎర్ర, రాధిక, జానవి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఆవుల తరలింపు.. చెక్ పోస్ట్ వద్ద పట్టివేత



**యాచారం, జూన్ 06 (ప్రజాజ్యోతి):** మల్లేపల్లి నుండి నగరానికి ఓ వాహనంలో ఆవుల్ని క్రూరంగా తాళ్లతో బిగించి అక్రమంగా కబేళాకు తరలిస్తున్న వారిని గురువారం పోలీసులు పట్టుకున్నారు. ఎస్సై వెంకటనారాయణ తెలిపిన వివరాల మేరకు వాహనాల తనిఖీలో ఆవుల్ని తరలించే వారు పట్టుబడినట్లు పేర్కొన్నారు. మల్లెపల్లి సంతలో రమేష్ నరేందర్ 14 ఆవులను కొనుగోలు చేశారని ఆవులను (బిఆర్ నెం టీఎస్ 05 జేడీ 1506) వాహనంలో డ్రైవర్ సిగ శివతో కలిసి నగరానికి తరలిస్తున్నారని పేర్కొన్నారు. మాల్ చెక్ పోస్ట్ వద్ద పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తున్న క్రమంలో అనుమానస్పదంగా వాహనాన్ని నిలిపి క్యాబిన్ లో తనిఖీ చేయగా ఆవుల తరలింపును గుర్తించి పట్టుకున్నామన్నారు. కబేళాకు తరలిస్తున్న ఆవులను పోలీస్ స్టేషన్ కు తరలించి వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

# కొండ విశ్వేశ్వర్ రెడ్డికి శుభాకాంక్షల వెల్లువ

– కొండ విశ్వేశ్వర్ రెడ్డిని సన్మానించిన పల్గుట్ట బిజెపి నాయకులు



**చేవెళ్ల జూన్ 06(ప్రజా జ్యోతి):** చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికలలో భారీ మెజార్టీతో గెలుపొందిన కొండా విశ్వేశ్వర్ రెడ్డిని రాష్ట్ర ధార్మిక పరిషత్ రాష్ట్ర కమిటీ సభ్యులు కేశపల్లి వెంకట్ రామ్ రెడ్డి ఆధ్వర్యంలో చేవెళ్ల మండలం పలుగుట్ట గ్రామానికి చెందిన బిజెపి నాయకులు ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. కొండ విశ్వేశ్వర్ రెడ్డి నాయకత్వంలో చేవెళ్ల ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రధాన కార్యదర్శి మల్గారి మాణిక్య రెడ్డి, ప్రతాప్ రెడ్డి, శ్రీరామ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, హరి శంకర్ రెడ్డి తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.


## మాజీ ఎమ్మెల్యే బక్కనిని సన్మానించిన ఆయా పార్టీల నాయకులు

– ఏపీ సీఎం చంద్రబాబుకు శుభాకాంక్షలు తెలిపిన నాయకగణం



**నందిగామ, జూన్ 06(ప్రజాజ్యోతి):** ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో కని విని ఎరుగని రీతిలో విజయ బావుటా ఎగురవేసిన తెలుగు దేశం పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ జాతీయ వ్యవహారాల కార్యదర్శి బక్కని నర్సింలు ను గురువారం నందిగామ మండల కేంద్రానికి చెందిన ఆయా పార్టీల నాయకులు, అభిమానులు అభినందనలు తెలియజేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బక్క నర్సింలు కు శాలువా వేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లెల్ల బాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ వంకాయల రా%శీ% రెడ్డి, బుర్రి కృష్ణారెడ్డి, లింగం, తుమ్మల నరసింహులు యాదవ్ తదితరులున్నారు.

## అడవి నుంచి తప్పి పోయి జన సంచారంలోకి వచ్చిన చుక్కల దుప్పి



**అచ్చంపేట జూన్ 6 ప్రజా జ్యోతి** అడవిలో సంచరించే వన్యప్రాణి అయినా చుక్కల దుప్పి గురువారం అడవి నుంచి తప్పిపోయి జనసంచారంలోకి రావడం జరిగింది నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం లోని టైగర్ అడవి ప్రాంతంలో నుంచి బి కే తిరుమలాపూర్ గ్రామంలోని ఒక ఇంటిలోకి దుప్పి చొరబడింది అడవిలో ఉండే వన్యప్రాణి జన సంచారంలోకి తప్పి రావడంతో వణుకుతూ ఒక ఇంటిలోకి చొరబడింది ఇది గమనించిన గ్రామస్తులు దానిని బంధించి అటల్ శాఖ అధికారులకు సమాచారం అందించారు ఆదిత్య ద్వారా సమాచారం అందుకొని రిస్కు టీమును తిరుమలాపూర్ గ్రామానికి తీసుకువెళ్లి దుప్పిని ఇలాంటి ఇబ్బంది కలగకుండా వెటర్నరీ వైద్యులతో చికిత్స నిర్వహించి తిరిగి మళ్లీ చుక్కల దుప్పిని అడివి ప్రాంతంలోని క్షేమంగా వదిలిపెట్టినట్లు అటవీ శాఖ అధికారులు సిబ్బంది తెలిపారు.

# చేవెళ్లలో వికసించిన కమలం

– బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలుపు కోసం ఎంతగానో శ్రమించిన కార్యకర్తల సేవలు వెలకట్టలేనివి

– బిజెపి నాయకులు మహేష్ బాబు ముదిరాజ్



**మొయినాబాద్ జూన్ 06 (ప్రజా జ్యోతి)** చేవెళ్ల గడ్డపైన మొట్ట మొదటిసారి కమలం పార్టీ విజయం కైవసం చేసుకుంది. చేవెళ్ల పార్లమెంట్ స్థానంలో బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి భారీ మెజార్టీతో విజయం సాధించడం పట్ల బిజెపి పార్టీ యువ నాయకుడు మహేష్ బాబు ముదిరాజ్ హర్షం వ్యక్తం చేశారు. బిజెపి కార్యకర్తలు బిజెపి కార్యకర్తలందరి సమిష్టి కృషితో చేవెళ్ల పార్లమెంట్ స్థానంలో భారీ మెజార్టీ సాధించగలమన్నారు. గురువారం ప్రజా జ్యోతి దినపత్రికతో మాట్లాడుతూ... బిజెపి విజయానికి కృషి చేసిన కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. బిజెపి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల వల్ల తెలంగాణలో అత్యధిక స్థానాలు బిజెపి గెలుచుకుందన్నారు. కేంద్రంలో మరోసారి ఎండిఏ ప్రభుత్వం ఏర్పాటు కాబోతుండడం సంతోషించదగా విషయం అన్నారు. బిజెపి పైన ఎంతోమంది అసత్యపు ప్రచారాలు చేసినప్పటికీ. ప్రజలంతా వాటిని నమ్మలేదని. ఎన్నికల ఫలితాలను చూస్తే అర్థమవుతుందని తెలిపారు. మ-రోసారి దేశ ప్రజలంతా సమర్థవంతమైన నాయకులు మోడీకి మద్దతుగా నిలిచినారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీ గణనీయంగా పుంజుకుందని అధికార పార్టీకి డీటుగా ఎంపీ స్థానాలను సాధించడంలో బిజెపి విజయం సాధించింది అన్నారు. రానున్న రోజులలో ఎన్నికలు ఏవైనా బిజెపి విజయం సాధిస్తుందన్నారు. చేవెళ్ల ప్రాంత అభివృద్ధికి ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి తన వంతు కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. 2029 అసెంబ్లీ ఎన్నికలలో గవర్నమెంట్ బిజెపి పార్టీ అధికారంలోకి వస్తుందని దీమ వ్యక్తం చేశారు.

### చేవెళ్ల ఎంపి కొండ విశ్వేశ్వర్ రెడ్డికి

# అత్యధిక మెజారిటీ ఇచ్చిన శేరిలింగంపల్లి ప్రజలు

– మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి



**శేరిలింగంపల్లి, జూన్ 06 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గం లో బీజేపీ పార్టీ కి 75000 మెజారిటీ ఇచ్చి చేవెళ్ల ఎం.పి విశ్వేశ్వర్ రెడ్డి ని గెలిపించినందుకు శేరిలింగంపల్లి ప్రజలకు ధన్యవాదాలు,కృతజ్ఞతలు.గత 6 నెలలుగా నిధులు లేకున్నా వందకు పైగా శిలాపలకాలు పెట్టి,ప్రజలను మభ్యపెట్టి మోసం చేసిన ప్రజా ప్రతినిధులు తక్షణమే ప్రజలకు క్షమాపణ చెప్పి రాజీనామా చేయాలి.ఒక పార్టీ గుర్తు మీద గెలిచి రాజీనామా చేయకుండా వేరే పార్టీ లో చేరి పదవులు అనుభవిస్తున్న ప్రజాప్రతినిధులకు అధికారం ఎక్కడ ఉంటే అక్కడ ఆ పార్టీ లో చేరి తమ వ్యాపారాలను కాపాడుకునే నాయకులకు శేరిలింగంపల్లి ప్రజలు గట్టిగా బుద్ధి చెప్పారు.ఒక్క శేరిలింగంపల్లి నియోజకవర్గం లోనే 75 వేల పైగా బీజేపీ పార్టీ కి మెజారిటీ ఇచ్చిన శేరిలింగంపల్లి ప్రజలకు కృతజ్ఞతలు.ఇకనైనా శిలాపలకాలు పెట్టిన కాలనీ లలో వెంటనే పనులు ప్రారంభించి పూర్తి చేయాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తున్నది.లేని ఎడల ప్రజల కోసం ప్రజా సమస్యల పరిష్కరం కోసం బీజేపీ తరపున పోరాటం చేస్తాం అని మాజీ కార్పొరేటర్ బొబ్బ నవతారెడ్డి అన్నారు.


## నిరుపేదలకు, గర్భిణీ స్త్రీలకు సేవ చేయాలనే "ఆశ"



**కుత్బుల్లాపూర్ జూన్ 6(ప్రజా జ్యోతి )** కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద నియోజకవర్గానికి చెందిన "ఆశ వర్కర్లు" ఎమ్మెల్యే కేపీ.వివేకానంద కలిసి దుండిగల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిహెచ్ఎంసి పరిధిలోని ప్రాంతంలో ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలోని గర్భిణీ స్త్రీలకు ప్రసూతి నిర్వహించాలంటే నగరంలోని నీలోఫర్ వంటి ఆసుపత్రులకు వెళ్లాల్సి వస్తుందని, ఒక్కోసారి అత్యవసర పరిస్థితుల్లో రాత్రిపూట గర్భిణీ స్త్రీలకు ప్రసవం నిర్వహించడం కోసం సుదూర ప్రాంతాలకు వెళ్లి ఎన్నో అవస్థలు పడుతున్నామన్నారు. ఇప్పటికే గాగిల్లపూర్, దుండిగల్ ప్రాంతాల్లో రెండు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఉన్నాయని వీటిలో ఒకదానిని జిహెచ్ఎంసీ పరిధిలోకి మారిస్తే ఎంతో ఉపయోగంగా ఉంటుందని అన్నారు. కుత్బుల్లాపూర్ మున్సిపాలిటీ ప్రాంతంలోని ప్రాంతంలోని గర్భిణీ మహిళల ప్రసవాల కోసం మున్సిపాలిటీ పరిధిలో ఎటువంటి ప్రత్యేక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లేనందున సుదూర దూరాలకు వెళ్లాల్సి వస్తుందని, అదే జిహెచ్ఎంసీ పరిధిలో అరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేస్తే గర్భిణీ స్త్రీలతో పాటు ఆశా వర్కర్లకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే కేపీ. వివేకానంద మాట్లాడుతూ నిరుపేదలకు, గర్భిణీ స్త్రీల కోసం ఎంతో ఉపయోగపడే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు కోసం కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేసే విధంగా కృషి చేస్తానన్నారు.

## ఘనంగా ప్రపంచ ఆహార భద్రతా దినోత్సవం-2024

– గర్భిణీలకు ఫెర్నాండెజ్ హాస్పిటల్ ఆరోగ్య సూత్రాలు విడుదల



**హైదరాబాద్, జూన్ 06 (ప్రజా జ్యోతి) :** జంట నగరాల్లో గర్భిణీ స్త్రీలలో గ్యాస్ట్రోఎంటెరిటిస్, లూజ్ స్టూల్స్, జాండిస్(కామెర్లు) కేసులు విపరీతంగా పెరుగుతున్న నేపథ్యంలో ప్రపంచ ఆహార భద్రతా దినోత్సవం సందర్భంగా ఫెర్నాండెజ్ హాస్పిటల్ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీల కోసం సురక్షితమైన ఆహారపు అలవాట్లపై ఆచరణీయ సూచిక-గమనికను విడుదల చేసింది. ఈ సందర్భంగా ఫెర్నాండెజ్ క్లినికల్ న్యూట్రిషన్ అండ్ డైటెటిక్స్ విభాగం అధిపతి డాక్టర్ లతా శశి మాట్లాడుతూ ఈ సంవత్సరం 'ప్రిపేర్ ఫర్ ది అన్ఎక్స్‌పెక్టెడ్'(ఊహించని వాటికి సిద్ధంగా ఉండండి) థీమ్‌తో ప్రపంచ ఆహార భద్రతా దినోత్సవాన్ని జరుపుకుంటున్నట్లు చెప్పారు. తల్లిగా మారాలనుకనే మహిళలు గ్యాస్ట్రోఎంటెరిటిస్, కామెర్లు, లూజ్ స్టూల్స్ వంటి అనారోగ్య పరిస్థితులను నివారించడానికి అదనపు, ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె సూచించారు. బయట భోజనం చేయాల్సి వస్తే పరిశుభ్రతకు ప్రాధాన్యతనిచ్చే రెస్టారెంట్లకు మాత్రమే వెళ్లాలన్నారు. వేడి వేడిగా వండుకుని తినాలన్నారు. స్వచ్ఛమైన నీటిని తాగాలన్నారు. సీ ఫుడ్ తీనే సమయంలో మంచిగా వండారా లేదా అనేది పరీక్షించాలన్నారు. తినే ముందు సబ్బు నీటితో చేతులను శుభ్రంగా కడగాలన్నారు. స్ట్రీట్ ఫుడ్ జోలికి పోవద్దన్నారు. మిగిలిపోయిన ఆహారం వేడి చేసి అస్సలు తినొద్దన్నారు.

## ప్రజలకు అందుబాటులో ఉండే నాయకులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి

– విశ్వేశ్వర్ రెడ్డి సన్మాన సభలో గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి



**శేరిలింగంపల్లి, జూన్ 06 (ప్రజాజ్యోతి):** ఎల్లపుడు ప్రజలకు అందుబాటులో ఉండే నాయకులు చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి అని గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి. గంగాధర్ రెడ్డి అన్నారు. ఇటీవల జరిగిన పార్లమెంటు ఎన్నికలలో అత్యధిక మెజార్టీ సాధించిన సందర్భంగా గురువారం శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని మసీద్ బండ కొండాపూర్ భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో శేరిలింగంపల్లి కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే బిక్షపతి యాదవ్‌ల సమక్షంలో ఏర్పాటు చేసిన సమావేశం లో ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ గెలుపు కోసం కృషిచేసిన ప్రతి ఒక్క కార్యకర్తకు,నాయకులకు ధన్యవాదాలు తెలుపుతూ ఎన్నో ఏళ్లుగా అధికారం కోసం ఎదురుచూస్తున్న బిజెపి పార్టీ కార్యకర్తల కోరిక తీరిందని తెలిపారు. చేవెళ్ల పార్లమెంటులో అత్యధిక మెజారిటీ తో బిజెపి అభ్యర్థి గెలవడం ఇదే మొదటి సారి అని, శేరిలింగంపల్లి నియోజకవర్గం లో ఎక్కువ మెజారిటీ రావడం నియోజకవర్గ ఇన్చార్జ్ రవి కుమార్ యాదవ్, మాజీ శాసనసభ్యులు బిక్షపతి యాదవ్, గచ్చిబౌలి డివిజన్ భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులకు అధ్యక్షులకు మహిళా మోర్చా నాయకులకు యువ మోర్చా నాయకులకు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బిక్షపతి యాదవ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, కాంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ ల సహకారం తో మరింత ముందుకు వెళ్తామని అయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతు దేశం అభివృద్ధి చెందాలంటే ఆది బిజెపి కే సాధ్యమని నమ్మిన చదువుకున్న మేధావులు శేరిలింగంపల్లి నియోజకవర్గం లో ఎక్కువగా ఉన్నారని తెలిపారు. నేను టైం తక్కువగా ఇచ్చినప్పటికీ స్థానిక నాయకులను ఎక్కువ నమ్మానని, నా నమ్మకాన్ని వమ్ము చేయకుండా కష్టపడ్డారని, ముఖ్యంగా గచ్చిబౌలి డివిజన్ లో ఎక్కువ మెజారిటీ రావడానికి కృషి చేసిన కార్పొరేటర్ మిత్రుడు గంగాధర్ రెడ్డి ని ప్రత్యేకంగా అభినందించారు. బిజెపి పార్టీ గెలుపు లో మా డివిజన్ నుండి ఎక్కువ మెజారిటీ సాధించిన%శీ% దుకు ఆనందంగా ఉందని, అందుకు కస్టపడి పనిచేసిన ప్రతీ ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ రాఘవేంద్రరావు, కసిరెడ్డి భాస్కర్ రెడ్డి, నాగులు గౌడ్, రవీందర్ రావు, నరేష్, నర్సింగ్ ,భూపాల్ రెడ్డి, బుచ్చి రెడ్డి, మహిపాల్ రెడ్డి, రాధాకృష్ణ యాదవ్, బొబ్బ నవతా రెడ్డి, ఆంజనేయులు సాగర్ ,నవీన్ గౌడ్, శ్రీధర్ గౌడ్, మదనాచారి, వినయ, రామరాజు, బసంత్ యాదవ్, రాధాకృష్ణ యాదవ్ ,ఎల్లేష్, పద్మ వితసింగ్ ,మేరీ, రమేష్, నరసింహ చారి, సీతారామరాజు, బాలు యాదవ్, సునీల్ రెడ్డి, పర్వతాలు యాదవ్ ,శేషయ్య, కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

## మన్మరి గ్రామంలో బడిబాట అవగాహన కార్యక్రమం




**ప్రజాజ్యోతి ప్రతినిధి షాబాద్ జూన్ 06** రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాల మేరకు ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట అవగాహన కార్యక్రమం ర్యాలీని జడ్పీహెచ్ఎస్ మన్మరి హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు బసప్ప సర్ ఆధ్వర్యంలో ర్యాలీ తీశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్య యొక్క ప్రాముఖ్యతను గురించి వివరించారు చిన్నారులను బడిలో చేర్పించే విధంగా తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు లక్షలు ఖర్చు చేసి దూర ప్రాంతాల్లో ఉన్నటువంటి ప్రైవేట్ బడులలో చదివించకుండా మన గ్రామంలో ఉన్న స్కూల్లో చదివించి సమయాన్ని డబ్బును ఆదా చేసుకోవాలని అన్నారు ప్రభుత్వ పాఠశాలలంటే చిన్న చూపు వదిలేసి ప్రభుత్వ బడులంలో విద్యలో నైపుణ్యత గల ఉ పాధ్యాయులను ఉపయోగించుకొని మంచి చదువును అభ్యసించి మంచి విద్యార్థులుగా పేరు తెచ్చుకోవాలని అన్నారు తల్లిదండ్రులు కూడా మరొక్కసారి ఆలోచించి ప్రభుత్వ బడులలో పిల్లలను చదివిలించాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో హై స్కూల్ స్టాఫ్ దశరథ్ రెడ్డి,చెంద్రయ్య, ప్రణిత, ప్రేమరి స్కూల్ హెచ్ఎం అనిత,పుష్ప, అంగన్వాడీ టీచర్స్ సుగుణమ్మ, గిరిజ,చెర్మన్ వెంకటేష్, వెంకటేష్, , యు డబుల్ఎచ్ అకృతి ప్రాజెక్టు అకాడమీక్ కోఆర్డినేటర్ శ్రీనివాస్లు యూ డబుల్ఎచ్ ఆకృతి ప్రాజెక్టు ఫీల్డ్ ఆఫీసర్ రామకృష్ణ, కోప్టేడ్ మెంబర్ నారాయణ విద్యార్థిని విద్యార్థులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలను తుంగలో తొక్కి అధిక పీజులను వసూలు చేస్తున్న సెయింట్ ఆంటోనీస్ పాఠశాల

– బిల్డింగ్ నాణ్యత పై అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలి
– నాణ్యత ప్రమాణాలను పాటించని సెయింట్ ఆంటోనీస్ పాఠశాల గుర్తింపు రద్దు చేయండి
– విద్యార్థి నాయకులు గొల్ల జాన్, నవీన్ యాదవ్



**కూకట్ పల్లి, జూన్ 06 (ప్రజా జ్యోతి) :** ఏలాంటి నాణ్యత ప్రమాణాలను పాటించకుండా సుచిత్ర శ్రీ టెంపుల్స్ దగ్గర గల సెయింట్ ఆంటోనీ స్కూల్ ను నడిపిస్తున్న యాజమాన్యంపై తగు తీసుకొని పాఠశాల గుర్తింపును రద్దు చేయాలని విద్యార్థి సంఘం నాయకులు గొల్ల డిమాండ్ చేశారు. గురువారం స్కూల్ యాజమాన్యం వసూలు చేస్తున్న ఫీజుల దోపిడి, బస్సుల నాణ్యత, స్కూల్ బుక్స్ పై అధిక వసూళ్లు, బిల్డింగ్ నాణ్యత తదితర అంశాలపై విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు. అనంతరం గొల్ల జాన్ మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా సెయింట్ ఆంటోనీ యాజమాన్యం విచ్చలవిడిగా ఫీజులను వసూలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. పాఠశాల పుస్తకాలలో సైతం విచ్చలవిడిగా దోపిడీ జరుగుతుందని ఆయన మండిపడ్డారు. కాల పరిమితి దాటిన భవనంలో విద్యార్థులకు పాఠాలు చెబుతున్నారని గొల్ల జాన్ విమర్శించారు. రానున్న వర్షాకాలం ను దృష్టిలో పెట్టుకొని బిల్డింగ్ నాణ్యత పై సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. ప్రధాన రహదారికి అనుకుని ఉండటం వల్ల ఈ పాఠశాలలో విద్యార్థులకు తీవ్ర అంతరాయం కలుగుతుందన్నారు. క్రాంతి దళ్ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు నవీన్ యాదవ్ మాట్లాడుతూ ఈ పాఠశాల పర్మిషన్ బెంటన్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఒకవేళ అధికారులు చర్యలు తీసుకోకుంటే విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అరుణ్ రెడ్డి , భరత్ రెడ్డి ,సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఈటల రాజేందర్ ఘన విజయంతో మొక్కు తీర్చుకున్న కాలనీ వాసులు



**మౌలాలి, జూన్ 6, (ప్రజాజ్యోతి):** మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ భారీ మెజారిటీతో ఘన విజయం సాధించడం పట్ల గురువారం మౌలాలి డివిజన్ లో బీజేపీ సీని యర్ నేత మేకల మోహన్ యాదవ్ ఆధ్వర్యంలో హనుమాన్ నగర్ కాలనీ వాసులు,భజరంగ్ యూత్ అసోసియేషన్ నాయకులు సంయుక్తంగా విజయోత్సవ సంబురా లు జరుపుకున్నారు. స్థానిక నల్ల పోచ మ్మ దేవాలయంలో మొక్కును తీర్చుకున్నా రు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బీజేపీ మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసిన ఈటల రాజేందర్ భారీ మెజారిటీతో గెలవాలని ఎన్నికల ప్రచారం సమ యంలో తాము నల్లపోచ మ్మ దేవాలయంలో మొక్కుకున్నామని కాలనీ వాసులు చెప్పారు. అమ్మ ఆశీర్వాదంతో ఈ ఎన్నిక ల్లో ఈటల రాజేందర్ 3,91,655 ఓట్ల భారీ మెజారిటీతో విజయం సాధించడం తమకందరికి సంతోషంగా ఉందన్నారు. అందుకే తాము మొక్కు తీర్చుకున్నామని తెలి పారు. కమలం పువ్వు గుర్తుపై తమ అమూల్య మైన ఓటేసి బీజేపీని ఆదరించి ఈటల రాజేందర్ ను గెలిపించిన ప్రజలందరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో భజరంగ్ యూత్ అసోసియేషన్, హను మాన్ నగర్ వెల్ఫేర్ అసో సియేషన్ ప్రెసిడెంట్ మహేష్ యాదవ్, జనరల్ సెక్రటరీ రాజు, బజరంగ్ యూత్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ సతీష్, వే ణు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## కొండ విజయం చారిత్రాత్మకం

– కొండ విశ్వేశ్వర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన పాండురంగారెడ్డి, అనంత్ రెడ్డి





**చేవెళ్ల జూన్ 06 (ప్రజా జ్యోతి):** చేవెళ్ల పార్లమెంటు ఎన్నికల్లో కొండ విశ్వేశ్వర్ రెడ్డి ఘన విజయం సాధించిన సందర్భంగా చేవెళ్ల మండల అధ్యక్షులు దేవర పాండు రంగారెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి అత్తెలి అనంత్ రెడ్డి గురువారం బిజెపి తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కొండ విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ... బిజెపి గెలుపు కోసం కష్టపడి పనిచేసిన కార్యకర్తలకు ముఖ్యంగా మండల అధ్యక్షుడు పాండురంగారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి అనంతరెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు అభినందించారు. పార్టీ గెలుపు కోసం కష్టపడిన కార్యకర్తలకు అండగా ఉంటానని తెలిపారు. ఈ సందర్భంగా పాండు రంగారెడ్డి మాట్లాడుతూ... హెూరా హెూరీగా సాగిన చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల్లో కొండ విశ్వేశ్వర్ రెడ్డి గెలుపు చారిత్రాత్మకం అన్నారు. చేవెళ్ల పార్లమెంట్ స్థానంలో ఒక్క ఎమ్మెల్యే కూడా లేకుండానే బిజెపి నాయకుల కార్యకర్తల సమిష్టి కృషితో బిజెపి పార్టీ భారీ మెజార్టీతో గెలిచిందన్నారు. బిజెపి పార్టీ మొట్ట మొదటిసారి చేవెళ్ల గడ్డపై బిజెపి జెండా ఎగురవేయడం గర్వకారణం అన్నారు. పార్టీ గెలుపు కోసం కష్టపడి పనిచేసిన పార్టీ కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం సహకారంతో చేవెళ్ల అభివృద్ధికి కొండ విశ్వేశ్వర్ రెడ్డి శక్తి వంచన లేకుండా పనిచేస్తారని ఆశిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మల్గారి వైభవ్ రెడ్డి, ఇంద్రసేనారెడ్డి, బండారి శేఖర్ రెడ్డి, అశోక్, గాజులగూడెం శ్రీనివాస్ రెడ్డి, బిజెపి బిజెవైఎం నాయకులు పాల్గొన్నారు.

# పిడుగుపాటుకు ఆవు మృతి



**కేశంపేట జూన్ 6 ప్రజా జ్యోతి** కేశంపేట మండల పరిధిలోని చౌలపల్లి గ్రామానికి చెందిన వడ్ల శ్రీనివాస్ తన వ్యవసాయ పొలంలో ఆవులను కట్టేశాడు గురువారం అకాల వర్షం కురవడంతో పిడుగు పడి ఆవు మృతి చెందినట్లు తెలిపారు దాని విలువ సుమారు 70000 ఉంటుందని తెలిపారు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

### బొకే, శాలువాతో ఘనంగా తేజ శ్రీనివాస్ రెడ్డి

# సత్కరించి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు




**కుత్బుల్లాపూర్ జూన్ 6(ప్రజా జ్యోతి)** బాచుపల్లి మండలం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 33 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ కోలన్ తేజ శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సభావతి రామచంద్రనాయక్ వారి మిత్రబృందం మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తేజ శ్రీనివాస్ రెడ్డి బొకే, శాలువాతో ఘనంగా సత్కరించి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## స్వతంత్ర సమరయోధులు, కమ్యూనిస్టు పార్టీ నాయకులు కామ్రేడ్ చంద్ర రాజేశ్వర్‌రావు




**కుత్బుల్లాపూర్ జూన్ 6(ప్రజా జ్యోతి )** స్వతంత్ర సమరయోధులు, కమ్యూనిస్టు పార్టీ నాయకులు కామ్రేడ్ చంద్ర రాజేశ్వర్ రావు 111 వ జయంతి సందర్భంగా సీపీఐ ఆధ్వర్యంలో నేడు జగతగిరిగుట్ట కార్యాలయంలో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర నాయకులు ఏసురత్నం, నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్, సహాయకార్యదర్శి దుర్గయ్య, కార్యవర్గ సభ్యులు హరినాథ్ రావు, సహాదేవరెడ్డి, రాములు,యువజన నాయకులు బాబు, సీపీఐ నాయకులు ఇమామ్, నర్సింహ లు పాల్గొన్నారు.

## సెక్యూరిటీ ఫీల్డ్ ఆఫీసర్‌కి న్యాయం చేసిన బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్




**కుత్బుల్లాపూర్ జూన్ 6(ప్రజా జ్యోతి )** మియాపూర్ ఎక్స్ రోడ్ పరిధిలోని "పల్కో సెక్యూరిటీస్ ఆఫీస్ " ఫీల్డ్ ఆఫీసర్ ప్రతాప్ గా గత కొన్ని సంవత్సరాల నుంచి పని చేస్తున్నా... సెక్యూరిటీ కార్మికుడు... ప్రతాప్ ఫీల్డ్ ఆఫీసర్ కొన్ని అనువార్య కారణాలవల్ల డ్యూటీ మానేయడం జరిగింది... సెక్యూరిటీ ఫీల్డ్ ఆఫీసర్ ప్రతాప్ కు రావలసిన గత మార్చ్, ఏప్రిల్ గత రెండు నెలల వేత్తనం ఇవ్వాల్సి ఉండగా పల్కో సెక్యూరిటీ ఆఫీస్, వేత్తనం ఇవ్వకుండా దుర్భాషలాడి ఫీల్డ్ ఆఫీసర్ ప్రతాప్ ను బెదిరించి పంపించేవాడు... ఆ సెక్యూరిటీ ఫీల్డ్ ఆఫీసర్ ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే మనకు న్యాయం చేస్తారో అని తోటి మిత్రులు ద్వారా తెలుసుకొని, బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ కార్యాలయం వద్దకు వెళ్లి సెక్యూరిటీ ప్రతాప్ ఫీల్డ్ ఆఫీసర్ కి జరిగిన అన్యాయం గురించి చెప్పారు, ఆ తర్వాత వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవిసింగ్ హుటాహుటిన సెక్యూరిటీ పాల్కో సెక్యూరిటీస్ ఆఫీస్ దగ్గరికి వెళ్లి సెక్యూరిటీ ఫీల్డ్ ఆఫీసర్ కు మార్చ్, ఏప్రిల్, రెండు నెలల వేత్తనం రావాల్సి ఉండగా వెంటనే మాట్లాడి, సెక్యూరిటీ ప్రతాప్ ఫీల్డ్ ఆఫీసర్ కు రావాల్సిన వేత్తనం ఇప్పించడం జరిగింది... ప్రతాప్ ఫీల్డ్ ఆఫీసర్ మాట్లాడుతూ నాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవిసింగ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు... ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

# బడిబాట ప్రారంభం



**పాపన్నపేట,జూన్ 06,(ప్రజాజ్యోతి):** మండల కేంద్రం పాపన్నపేటలో బడిబాట కార్యక్రమాన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేశ్వర్ ఆధ్వర్యంలో గురువారం ప్రారంభించారు. విద్య (చదువు) ప్రాముఖ్యతను వివరిస్తూ విద్యార్థులతో కలిసి ర్యాలీ చేపట్టారు. ఇందులో భాగంగా ఉపాధ్యాయులు నాగరాజు, వీరేశం, శశికుమార్, నరేందర్, ప్రవీణ్, (సీపీఎస్) ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సంగీత,ఉపాధ్యాయులు జయవర్ధన్,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యురాలు భవాని,గ్రామ పంచాయతీ కార్యదర్శి నాయిమ్ తదితరులు పాల్గొన్నారు.

# పెళ్ళి ఒప్పుకోలేదని ప్రేమికుల ఆత్మహత్య



**జహీరాబాద్, జూన్ 06( ప్రజా జ్యోతి న్యూస్ )** నియోజకవర్గ న్యాల్కల్ మండలం కాకి జన్వాడ గ్రామానికి చెందిన బేగరి శంకర్ కుమారుడు సదానందం (26) తన మేనత్త కూతురు చాప్ట (కె) గ్రామానికి చెందిన ఉమా (16) గత కొంతకాలంగా ప్రేమించు కుంటున్నారు. ఇష్టం, ఆపై గాఢ ప్రేమగా మారింది. అప్పటి నుంచి ఒకరినొకరు గాఢంగా ప్రేమించుకుంటున్నారు. అయితే, ఇరు కుటుంబాలలో పెళ్లికి నిరాకరించడంతో కొంతకాలంగా ప్రేమికుల కుటుంబంలో కలతలు వచ్చాయి. దీంతో ప్రేమికులు జంట చున్నీతో నడుములకి గట్టిగ కట్టుకొని మజీర నదిలోకి దూకారు బుధవారం ఉదయం తెల్లవారు జామున రాఘావాపుర్ పులకుర్తి బ్రిడ్జ్ పై నుండీ దూకి ఆత్మహత్య చేసుకున్నారు. దీంతో ఇరు గ్రామాలలో విషాదఛాయాలు అలుముకున్నాయి.

# బడిబాట కార్యక్రమం



**చిన్నకోడూర్, జూన్ 6 (ప్రజా జ్యోతి ):** మండల కేంద్రంలో జెడ్పిహెచ్ఎస్ పాఠశాల ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు పి. లక్ష్మయ్య మాట్లాడుతూ ప్రత్యేక బృందాలను ఏర్పాటుచేసి. పాఠశాలల్లో అందిస్తున్న విద్యను వివరిస్తూ రాయితీల వల విసురుతూ పిల్లల తల్లిదండ్రులను ఆకర్షిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యనభ్యసించే విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు ప్రభుత్వం బడిబాట కార్యక్రమాన్ని చేపట్టింది. నిర్వహించనున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచేందుకు ప్రభుత్వం ఏటా 'బడిబాట' కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. 2024-25 విద్యా సంవత్సరంలో చేపట్టారు. పాఠశాల వయస్సు పిల్లలను ప్రధానంగా ప్రాథమిక పంచాయతీల ఆధారంగా గుర్తిస్తారు. ప్రభుత్వ విద్యలో నాణ్యత, ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను తల్లిదండ్రులకు వివరించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. అలాగే స్వచ్ఛంద సంస్థల సహకారం తీసుకుని ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.

## అనుమతి లేని, నిబంధనలు పాటించని కళాశాలలపై చర్యలు తీసుకోవాలి

**సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి** : జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఉన్న సమస్యలు పరిష్కరించాలని,ప్రైవేట్, కార్పొరేట్ కళాశాలల్లో ఫీజులు నియంత్రించాలని, అనుమతి లేని కళాశాలలపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జేరిపోతుల జనార్దన్ అధికారులను కోరారు. గురువారం రోజున ఏఐఎస్ఎఫ్ సిద్దిపేట జిల్లా సమితి ఆధ్వర్యంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కార్యాలయంలో సూపరిండెంట్ మూర్తి కి వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సంగెం మధు,జేరిపోతుల జనార్దన్ లు మాట్లాడుతూ జిల్లాలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉన్నటువంటి సమస్యలు పరిష్కరించాలని, ప్రైవేట్, కార్పొరేట్ కళాశాలల్లో వసూలు చేస్తున్న అధిక ఫీజులను నియంత్రించి, జిల్లాలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఖాళీగా ఉన్న లెక్చరర్ పోస్టులు భర్తీ చేసే విధంగా చర్యలు చెపట్టాలని పేద, మధ్యతరగతి విద్యార్థులకు అందుబాటులో ఉండేలా ప్రభుత్వ కళాశాలలు అభివృద్ధి పరచాలని, ఆ దిశగా అధికారులు కృషి చేసి ప్రైవేటు కళాశాలలకు దీటుగా ప్రభుత్వ కళాశాలలో సైన్స్ విద్యార్థులకు ల్యాబ్స్ మరియు ఆధునిక టెక్నాలజీకి అనుగుణంగా కంప్యూటర్స్ లాంటి పరికరాలను అందుబాటులో ఉంచి నాణ్యమైన విద్య అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకునేలా చేయాలని వారు అన్నారు. అదే విధంగా ఇంటర్మీడియట్ బోర్డు ఆదేశాలను పట్టించుకోకుండా నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న ప్రయివేటు కళాశాలలను గుర్తించి వారిపై చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ప్రభుత్వ కళాశాలలు బలోపేతం చెయ్యక నిమ్మకు నీరెత్తినట్లు ప్రభుత్వం మరియు అధికారులు వ్యవహరిస్తే ఏఐఎస్ఎఫ్ గా ఉద్యమ కార్యాచరణ రూపొందించి దశల వారి ఉద్యమాలు నిర్వహిస్తామని వారు తెలిపారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రామగళ్ల నరేష్,జిల్లా సహాయ కార్యదర్శి వేల్పుల ప్రసన్న కుమార్,జిల్లా గర్ల్స్ కన్వీనర్ శిరీష, చట్ల సమ్మయ్య ఉన్నారు.

## ఉపాధి హామీ కూలి మృతి... ఆ కుటుంబానికి భరోసానిచ్చిన సుల్తాన



**రాయపోల్ జూన్ 6 (ప్రజా జ్యోతి)** ఉపాధి హామీ కూలి పిన్న వయసులోనే గుండెపోటుతో మృతి చెందడం ఎంతో విషాదకరమని, ఆమె ఇద్దరు ఆడపిల్లలు తల్లి లేని అభాగ్యులయ్యారని ఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షురాలు, సామాజిక ప్రజా సేవకురాలు మహమ్మద్ సుల్తాన ఉమర్ అన్నారు. గురువారం దౌల్తాబాద్ మండలం చెట్ల నర్సంపల్లి గ్రామంలో వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దౌల్తాబాద్ మండలం చెట్ల నర్సంపల్లి గ్రామానికి చెందిన పసుల అనిత బుధవారం ఉదయం గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులకు వెళ్లింది. పని చేస్తుండగానే గుండెపోటుతో అక్కడికక్కడే కుప్పకూలిపోయింది. తోటి కూలీలు ఆసుపత్రికి చేర్చేలోపే ఆమె మృతి చెందడం బాధాకరం. అసలే నిరుపేద కుటుంబం వ్యవసాయం, కూలి పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటారని అలాంటి కుటుంబంలో తల్లి మృతి చెందడంతో ఇద్దరు ఆడపిల్లలు తల్లిలేని అభాగ్యులయ్యారు. ఆడపిల్లలకు తల్లి అవసరం ఎంత ఉంటుందో తెలిసిన విషయమే. అనితకు భర్త స్వామి కూతుర్లు దీపిక, దీక్షిత వృద్ధులు అత్తమామలు ఉన్నారు. వీరి పోషణ తలకు మించిన భారంగా మారింది. వీరి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేయడం జరిగిందన్నారు. ఇద్దరి ఆడపిల్లలు చదువుల కోసం సహకారం అందిస్తామని ధైర్యంగా ఉండాలని వారికి సూచించడం జరిగిందన్నారు. వీరిది రెక్కాడితే కానీ డొక్కాడని నిరుపేద కుటుంబం కాబట్టి ఇంకా ఎవరైనా మానవతావాదులు ముందుకు వచ్చి ఆదుకోవాలని అలాగే ఉపాధి హామీ పనులు చేస్తూ అనిత గుండెపోటుతో మృతి చెందింది కాబట్టి ప్రభుత్వం ఉపాధి హామీ చట్టం ప్రకారం వారి కుటుంబాన్ని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ వేమ జనార్ధన్, పసి నర్సింలు, ఇమ్రాన్,వేమ శ్రీనివాస్, రామచంద్రం, స్వామి, యాదయ్య, గోపి, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యను కలిసిన నాయకులు



**చేర్యాల ప్రజాజ్యోతి** : ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలన్న జన్మదినం సందర్భంగా గురువారం యాదగిరిగుట్ట లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నోట్ బుక్స్, స్కెచ్ పెన్నులు అందజేయడం జరిగింది. ఎల్లప్పుడు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో గడుపుతూ రాబోవు రోజుల్లో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. నోట్ బుక్స్ అందజేసిన కురుమ సంఘం జిల్లా నాయకులు అందె అశోక్, జంగిలి యాదగిరి లను ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అభినందించారు.

## ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యను కలిసిన నాయకులు

– పుట్టినరోజు సందర్భంగా నోట్ బుక్స్ స్కెచ్ పెన్నుల అందజేత

**చేర్యాల ప్రజాజ్యోతి** : ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలన్న జన్మదినం సందర్భంగా గురువారం యాదగిరిగుట్ట లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నోట్ బుక్స్, స్కెచ్ పెన్నులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చేర్యాల మండల్ సోషల్ మీడియా అధ్యక్షులు అందే నాని , రణం శ్రీకాంత్ ,ఉడుత బాలరాజు, కడారి భాస్కర్ , అనుముల రాజశేఖర్ పాల్గొన్నారు.



## జీలుగు విత్తనాల కోసం రైతులు పడిగాపులు

– జీలుగు విత్తనాల కోసం రైతులు పడిగాపులు




**రాయపోల్ జూన్ 6 (ప్రజా జ్యోతి):** ఖరీఫ్ సీజన్ ప్రారంభానికి సమయం ఆసన్నమైంది రైతన్నలు పలు రకాల విత్తనాల కోసం విత్తనాల దుకాణాల వెంట తిరుగుతున్నారు ముఖ్యంగా వర్షాలు కురవడంతో జిలుగు విత్తనాలను తమ పొలాల్లో చల్లి జీలుగులు పెరిగిన అనంతరం పొలంలోనే దున్ని ఎరువుగా మార్చుకోవడం రైతులకు అలవాటుగా మారింది. కానీ ఈ సంవత్సరం జీలుగు విత్తనాలు కొద్ది మోతాదులో మాత్రమే రాయపోల్ మండల కేంద్రంలోని ఆగ్రోస్ రైతు సేవ కేంద్రం కు రావడం జరిగింది. వందలాది మంది రైతులు జీలుగు విత్తనాల కోసం ఎదురుచూస్తుండగా కొంతమందికి రావడంతో రైతులు నిరాశ చెందారు. జీలుగు విత్తనాలు ప్రతి రైతు తమ పొలంలో ఎరువుగా వాడకానికి తహతహ లాడుతాడు. అటువంటి జీలుగు విత్తనాలు ఆలస్యం గా రావడమే కాకుండా తక్కువ మోతాదులో రావడం గమనార్హం. ఇప్పటికైనా రైతులకు కావాల్సినవన్నీ జీలుగు విత్తనాలు ప్రభుత్వం సరఫరా చేయాలని ప్రభుత్వాన్ని రాయపోల్ మండల రైతులు కోరారు.

## రఘునందన్ రావు గెలుపు ప్రజల విజయం

– బిజెపి గెలుపు మెదక్ ప్రజలకి శుభసూచకం

– రిటైర్డ్ ఆర్మీ జవాన్ నీలం చంద్రం

**రాయపోల్. జూన్ 6 (ప్రజా జ్యోతి)..** మెదక్ పార్లమెంట్ స్థానం నుంచి భారతీయ జనతా పార్టీ అభ్యర్థి మాధవనేని రఘునందన్ రావు గెలుపు మంచి పరిణామం అని రిటైర్డ్ ఆర్మీ జవాన్ నీల చంద్రం అన్నారు.. గురువారం ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ డబ్బులతో ఓట్లు కొనాలని చూసిన, ప్రజలు న్యాయం వైపు,ధర్మం వైపు నిలబడి భాజపాని గెలిపించారని తెలిపారు. కులం ఆధారంగా గెలవాలని చూసిన నీలం మదుకి తగిన బుద్ధి చెప్పారని తెలిపారు. డబ్బుకు మద్యానికి అమ్ముడు పోకుండా నీతికి,నీజాతికి ఓటు వేసిన ప్రజలందరికీ ప్రత్యేక ధన్యవాదాలు రిటైర్డ్ ఆర్మీ జవాన్ నీల చంద్రం తెలిపారు.



## వాడింది గులాబీ వికసించింది కమలం

– రఘునందన్ గెలుపు పట్ల హర్షం – బిజెపి నేత శ్రీనివాస్ రెడ్డి

**జగదేవపూర్, జూన్ 6(ప్రజాజ్యోతి):** మెదక్ ఎంపీగా రఘునందన్ రావు గెలుపు పట్ల బీజేపీ నేత శ్రీనివాస్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలను చిత్తు చేస్తూ మెదక్ ఖిల్లా పై బీజేపీ జెండా ఎగురవేసామని తెలిపారు. వాడింది గులాబీ వికసించింది కమలం అన్నారు. పార్టీ కోసం పార్టీ శ్రేణుల కోసం పార్టీ నాయకత్వ అడుగుజాడల్లో నడు-స్తున్న రఘునందన్ రావు గెలిపించడం పట్ల మెదక్ పార్లమెంట్ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు రాబోయే రోజుల్లో మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజల కోసం ఎంపీగా రఘునందన్ రావు తన శక్తివంచన లేకుండా కృషి చేస్తాడని అన్నారు. దేశ భవిష్యత్ తీర్చిదిద్దే మోడీ నాయకత్వంలో మన మెదక్ ఎంపీ రఘునందన్ రావు పలుపంచుకుంటారని అన్నారు. దేశ ప్రజల రక్షణ కే బిజెపి కవచంలా ఉందన్నారు. రఘున్న నాయకత్వంలో మన మెదక్ పార్లమెంటు నియోజక వర్గాన్ని అబివృద్ధి చేసుకుందామన్నారు.



# గోనెమోని శివశంకర్ జన్మదిన వేడుకలు

## - శివశంకర్‌కు జన్మదిన శుభాకాంక్షల వెల్లువ





**మహేశ్వరం,(తుక్కుగూడ) జూన్ 06, (ప్రజా జ్యోతి )** శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయం మాజీ చైర్మన్, తెలంగాణ ఉద్యమకారుడు గోనెమోని శివశంకర్ ముదిరాజ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. శివశంకర్ జన్మదిన సందర్భంగా పలువురు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన నివాసంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శివశంకర్ జన్మదిన వేడుకలు ఎప్పుడు సంతోషంగా జరుపుకోవాలని రాజకీయంగా ఆర్థికంగా ఎదుగుతూ పేరు ప్రఖ్యాతలు సంపాదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ కూరగాయల మార్కెట్ జనరల్ సెక్రెటరీ సోల్ పేట సతీష్ బాబు సూరంపల్లి మల్లేష్ యాదగిరి అనిల్ ఉప్పునూతల యాదయ్య నవీన్ సహదేవ్ జగన్ మల్లేష్ బన్నీ కుషాల్, తడక నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

# బడీడు పిల్లలు బడిలో చేరాలి



**జగదేవపూర్, జూన్ 6(ప్రజాజ్యోతి):** జగదేవపూర్ మండలం తిగుల్ గ్రామంలో గురువారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమం నిర్వహించారు. బడిబాట బ్యానర్ పట్టుకుని గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనసూయ మాట్లాడుతూ గ్రామంలో బడీడు పిల్లలంతా బడిలో చేరాలని కోరారు. ప్రభుత్వ బడిలోనే నాణ్యమైన విద్య, ఉచితంగా దుస్తులు, నోట్ పుస్తకాలు, మధ్యాహ్న భోజనం అందిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సంధ్యారాణి, చంద్రశేఖర్, షకీలా అహ్మద్, రామచంద్రారెడ్డి, సత్తయ్య, శివుడు, జ్యోతి, మీరాబాయి, వ్యాయామ ఉపాధ్యాయులు రవికుమార్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షురాలు లక్ష్మి, దివ్య పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర చిహ్నాన్ని ఆమోదించాలి



**సిద్దిపేట(మిరుదొడ్డి) ప్రజాజ్యోతి:** ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ విశారదన్ మహారాజ్ ఆదేశాల మేరకు గురువారం మిరుదొడ్డి మండల కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ కి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చిహ్నం మార్పును ఆహ్వానిస్తూ ధర్మ సమాజ్ పార్టీ రూపొందించిన తెలంగాణ రాష్ట్ర చిహ్నం తెలంగాణ రాష్ట్రంలోని 90 శాతం మంది బీసీ ,ఎస్సీ, ఎస్ టి ప్రజల వారసత్వ ప్రేరణను కొనసాగించడానికి ధర్మ సమాజ్ పార్టీ రూపొందించిన తెలంగాణ రాష్ట్ర చిహ్నాన్ని ఆమోదించవలసిందిగా రిప్రెజెంటేషన్ అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ర్యాగట్ల చందు, మండల అధ్యక్షులు దీపక్ రాజ్,మండల ఉపాధ్యక్షులు రవి, మండల నాయకులు శ్రీకాంత్,దినేష్ పాల్గొన్నారు.

## మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసిన మహిళా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బోనగిరి రజిత

**హుస్నాబాద్, జూన్ 06 (ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ మహిళా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బోనగిరి రజిత పుట్టినరోజు సందర్భంగా గురువారం తెలంగాణ రాష్ట్ర ఉద్యమ టైగర్, రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ బోనగిరి రజిత కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు.



# రక్తదానం చేసిన యువకుడు

**సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి :** ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మహిళకు అత్యవసర సమయంలో యువకుడు స్పందించి రక్తదానం చేశాడు. సిద్దిపేట పట్టణానికి చెందిన ఓ మహిళ డెలివరీ కోసం సిద్దిపేట ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. డెలివరీ సమయంలో గర్భిణీకి అత్యవసరంగా రక్తం అవసరం ఉందన్న విషయం తెలుసుకున్న సిద్దిపేట అర్బన్ మండలం ఐక్రీచెప్యాల గ్రామానికి చెందిన గండె నరేష్ స్నేహితుల ద్వారా విషయం తెలుసుకుని వెంటనే స్పందించి ప్రభుత్వ ఆసుపత్రి బ్లడ్ బ్యాంక్‌కు వెళ్లి గురువారం రక్తదానం చేశాడు. దీంతో మహిళ కుటుంబ సభ్యులు నరేష్‌కు కతజ్ఞతలు తెలిపారు. నరేష్ మాట్లాడుతూ తన కూతురు స్వర నయని మొదటి పుట్టినరోజు సంధర్బంగా గర్భిణీకి అత్యవసరంగా రక్తం అవసరం ఉందనే విషయం తెలుసుకుని వెంటనే రక్తదానం చేసినట్లు తెలిపారు. అన్ని దానాల కన్నా రక్తదానం చాలా విలువైందని, ఆరోగ్యవంతమైన ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలని, రక్తదానం చేయడం తనకు తొమ్మిదవసారి అని తెలిపారు.




## అంగరంగ వైభవంగా శ్రీ చౌడేశ్వరి మాతా శోభయాత్ర

**రుద్రూర్, జూన్ 6 (ప్రజా జ్యోతి) :** రుద్రూర్ మండల కేంద్రంలో గురువారం శ్రీ రామలింగ చౌడేశ్వరి మాత శోభాయాత్రను దేవాంగ కులస్తులు అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు. ముందుగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దండకాలు, భాజా భజంత్రిలతో ప్రధాన వీధుల గుండా శోభయాత్ర కొనసాగింది. అనంతరం ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు శ్యామ్ సుందర్ పహాడే, నూత్ పల్లి గణేష్, ఈర్వ శ్రీనివాస్, లోగం నాగరాజు, లోగం రాజేష్, గజానన్, కాత్రపు రాజు, ప్రసాద్, ఈర్వ నాగరాజు, క్రాంతి, ప్రణయ్, దేవాంగ కులస్తులు తదితరులు పాల్గొన్నారు.



# దేవాలయ భూములకు వేలం పాట

**రెంజల్ ప్రజా జ్యోతి జూన్ 06 :** మండలంలోని నీల గ్రామానికి చెందిన నీలకంఠేశ్వర ఆలయానికి సంబంధించిన భూమికి వేలంపాట నిర్వహించినట్లు దేవదాయ శాఖ అధికారిని కమల తెలిపారు. గురువారం నీలా గ్రామంలోని హనుమాన్ ఆలయంలో గ్రామస్తుల సమక్షంలో వేలంపాటను నిర్వహించారు. గతంలో ఆలయ అభివృద్ధి కొరకు గ్రామానికి చెందిన యజమాని సునీల్ నీలేకర్ 27 ఎకరాల భూమిని అందజేశారు. అలయల భూమికి 16 ఎకరాల మూడు గుంటల భూమికి వేలంపాట నిర్వహించగా 1,60,700 రూపాయలు ఫౌండర్ దక్కించుకున్నారు. 11 ఎకరాల భూమి కబ్జాకు గురికావడం జరుగుతుందని పేర్కొన్నారు. దేవాదాయ ఫౌండర్ ఆధీనంలో 16 ఎకరాల మూడు గంటలకు బిడు సాగు మరియు 11 ఎకరాల కబ్జా భూమిని సాగు చేసి నాలుగు సంవత్సరాలుగాను 84 వేల రూపాయలు, ప్రతి సంవత్సరం 10 శాతం పెంచుతూ బోరు వేయించి, డెవలప్మెంట్ చేసి ఇస్తానని యజమాని తెలిపారు. ఇట్టి భూమికి వేలంపాట నిర్వహించినట్లు దేవాదాయ శాఖ అధికారిని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ క్యాతం యోగేష్, మాజీ సర్పంచ్ రఘు, గ్రామస్తులు రాఘవేందర్, గంగాధర్, రామ్ చందర్, సుభాష్, శివ, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

